# 5. భారతదేశ నదులు-నీటి వనరులు

1. హిమాలయ నదులు అకస్మాత్తుగా దక్షిణానికి మలుపు తిరిగి ఉత్తర భారత మైదానాలను చేరుకునే క్రమంలో ఏ ఆకారపు లోయలను ఏర్పరిచాయి?
   ఎ) T  బి) V  సి) x  డి) W
2. సింధూ నది కైలాస పర్వతాల్లో ఎక్కడ జన్మిస్తుంది?
   ఎ) మానస సరోవరం, టిబెట్  బి) గంగోత్రి  సి) యమునోత్రి  డి) హిమాద్రి
3. సింధునదికి ప్రధాన ఉపనదులు
   ఎ) జీలం, చీనాబ్, రావి,  బి) జీలం, చీనాబ్, రావి,బియాస్, సట్లెజ్
   సి) జీలం, చీనాబ్  డి) జీలం, చీనాబ్, రావి,బియాస్
4. సింధూ నది మనదేశంలో జమ్మూ-కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్,____రాష్ట్రం గుండా ప్రవహిస్తుంది?
   ఎ) ఢిల్లీ  బి) హర్యానా
   సి) పంజాబ్  డి) గుజరాత్
5. గంగ నది ఏయే నదుల కలయికతో ఏర్పడింది?
   ఎ) భగీరథి, బ్రహ్మపుత్ర  బి) బ్రహ్మపుత్ర, అలకనంద
   సి) అలకనంద, చీనాబ్  డి) భగీరథి, అలకనంద
6. భగీరథి, అలకనంద____వద్ద కలిసి గంగానదిగా మారుతుంది?
   ఎ) మానస సరోవరం  బి) పాట్నా  సి) దేవ ప్రయాగ  డి) లక్నో
7. బ్రహ్మపుత్ర____హిమానీ నదం నుంచి జన్మించింది?
   ఎ) చెమయుంగ్ డంగ్  బి) హిమాద్రి  సి) శివాలిక్  డి) పైవేవీకావు
8. బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో ఏ పేరుతో పిలుస్తారు?
   ఎ) పద్మ  బి) సాంగ్‌పో  సి) దిహాంగ్  డి) మేఘన
9. అరుణాచల్ ప్రదేశ్‌లో బ్రహ్మపుత్ర నదిని ఏ పేరుతో పిలుస్తారు?
   ఎ) సియాంగ్ / దిహాంగ్  బి) సాంగ్‌పో  సి) పద్మ  డి) మేఘన
10. బ్రహ్మపుత్ర ఉపనదులు
   ఎ) లోహిత్  బి) దిబంగ్  సి) దిబంగ్, లోహిత్  డి) జీలం, చీనాబ్
11. ద్వీపకల్ప నదులు ఎక్కువగా ____ నుంచి____ వైపునకు ప్రవహిస్తాయి.
12. చంబల్, సింద్, బేత్వా, కేన్, సోన్‌లు____నదీ వ్యవస్థకు చెందిన ద్వీపకల్ప నదులు
13. గోదావరి నది మహారాష్ట్రలో నాసిక్ వద్ద గల____లో పుడుతుంది.
14. ద్వీపకల్ప నదుల్లో పెద్ద నది____
15. కృష్ణానది____ వద్ద జన్మిస్తుంది.

## సమాధానాలు

1) బి; 2) ఎ; 3) బి; 4) సి; 5) డి; 6) సి; 7) ఎ; 8) బి; 9) ఎ; 10) సి; 11) పడమర, తూర్పు; 12) గంగా: 13) త్రయంబకేశ్వరం: 14) గోదావరి; 15) మహాబలేశ్వర్.

www.sakshieducation.com